APTEL/25/A2843

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 42 ప్రకాశం, మంగళవారం 11 - 11 - 2025 పేజీలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం



ఎల్లారెడ్డి పల్లి గ్రామం మందా భాస్కర్ గారికి నంద్యాల 9/11/2025 బాల చైతన్య సేవా అవార్డు అందించారు, ప్రముఖ దంత వైద్యులు, చరిత్ర పరిశోధకులు, కవి, రచయిత, కుందూ సేవాసమితి వ్యవస్థాపకులు కె. కిషోర్ కుమార్, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు కేశవమూర్తి. కె. మురళీకృష్ణ రావు, ఉషోదయ ఫౌండేషన్ డైరెక్టర్ రత్నం, అధ్యక్షులు ఉషారాణి, మాతృభాషా పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి ఎ. శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.




**క్రైమ్ కాటన్ న్యూస్.... ప్రకాశం జిల్లా.....** హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల, మరియు సెక్స్ వర్కర్స్ పట్ల వివక్షతను వీడనాడాలని వారి హక్కులకు బంగం కలిగించకూడదని వారికున్న చట్టాల పైన అందరికి అవగాహన కలిగించాలని మార్టూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శేషగిరిరావు పేర్కొన్నారు సోమవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు బివి సాగర్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో సిబ్బందికి అడ్వకసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ అడ్వకేసి సమావేశము యొక్క ముఖ్య ఉద్దేశం స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో పని చేస్తూ హెచ్ఐవి ఎయిడ్స్ సమూలంగా నిర్మూలించాలని, వారికున్న చట్టాలు పైన క్షేత్ర స్థాయి వరకు అవగాహన కలిగించాల్సిన ఆవశ్యకస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలనుపాల్గొన్నారు అందరికీ చేరువే విధంగా చూడాలని అంతేకాకుండా ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా వారికి చేరువ ఏ విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్న ఈ కార్యక్రమంలో మార్టూరు ఎస్సై ఎస్కే సహిదా, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరావు, ఆంజనేయులు పోలీసు సిబ్బంది, మార్టూరు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి ఐ ఔట్రిచ్ వర్కర్స్ టి శ్రావణి,వి మల్లేశ్వరి పి. ఈ లు పాల్గొన్నారు....

## మూమెంట్ రిజిస్టర్ లో వి వరాలను నమోదు చేయాలి.. ఐసిడిఎస్ సిడిపిఓ ఉషారాణి



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మూవ్ మెంట్ రిజిస్టర్ లో సూపర్వైజర్లు తాము ఏ గ్రామానికి వెళ్తుందని తదితర వివరాలను నమోదు చేయాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఉషారాణి అన్నారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సూపర్వైజర్లు సమీక్ష సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిరంతరం అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని స్పష్టం చేశారు. కార్యకర్తలు ,సిబ్బంది సకాలంలో అంగన్వాడి కేంద్రాలను తలుపులను తీయాలని పేర్కొన్నారు. గర్భవంతులు ,బాలింతలు,చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆమె ఆదేశించారు. నిబంధనలను పాటించక పోతే కఠినచర్యల కొరకు ఉన్నతాధికారులు సిఫారసు లేఖలను పంపిస్తామని చెప్పారు. విధులకు గైర్హాజరయితే కార్యకర్తలు, సిబ్బందిపై కఠిన చర్యలను తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు సునీత, రుబీనా, జరీనా, ప్రభావతి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం, లింగన్నపాలెంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎం ఎస్ ఎం ఈ పార్కులను మంగళవారంప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో పార్క్ దగ్గర ఏర్పాట్లను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరిశీలించారు. కనిగిరి ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి , ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తో కలిసి సభా వేదిక, గ్యాలరీలు, పార్కింగ్ ఏరియా తదితర ఏర్పాట్లు పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతోపాటు యువతకు ముఖ్యంగా స్థానిక నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఎం ఎస్ ఎం ఈ పార్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ గా కనిగిరి నుంచి ప్రారంభిస్తారని తెలిపారు. తమలో ఉన్న ఆలోచనలకు యువత పదును పెట్టి ఆచరణలో పెడితే ఎన్నో ఆవిష్కరణలకు ఆస్కారం కలుగుతుందన్నారు. నిరంతర కృషితో తాముఉన్నతస్థానానికి ఎదగడమే కాకుండా, పదిమందికీ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. కొత్తగా ప్రారంభించబోయే ఎంఎస్ఎమ్ఈ పార్కుల



ద్వారా రాబోయే రోజుల్లో లక్షల మంది జీవితాల్లో వెలుగులనునిండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, ముప్పవరపు వేణు, మేడా మల్లికార్జున, గుమ్మ శివ పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించండి..

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన కేడబ్ల్యూఏ !



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**వర్కింగ్ జర్నలిస్టులుగా పని చేస్తున్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కందుకూరు జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ (కేజేడబ్ల్యుఏ) యూనియన్ నాయకులు కందుకూరు ఎమ్మెల్యేను కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కందుకూరు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (కేజేడబ్ల్యూఏ) యూనియన్ నాయకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును సోమ వారం కలిసి వినతి పత్రం అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందుకూరులో జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తారని పలుసార్లు హామీలు ఇచ్చి అమలు చేయలేదని వారు తెలిపారు. కందుకూరులో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమం తో పాటు అభివృద్ధిని ప్రజలకు తెలిసేలా జర్నలిస్టులు కృషి చేస్తున్నారని వారిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వారికి నివేశన స్థలాలు మంజూరు చేసి గృహాలను నిర్మించుకునేందుకు ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో కేజేడబ్ల్యుఏ అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గౌడ్ పేరు రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె కృష్ణ, కోశాధికారి చక్కా కేశవరావు, సభ్యులు ప్రభాకర్, ఎన్.కృష్ణమోహన్, శ్రీకాంత్, మాధవరావు తదితరులు ఉన్నారు.

# లక్ష దీపోత్సవ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**నగరంలోని విఆర్‌సీ మైదానం భక్తి భావంతో అశేష భక్తజనం సమూహంలో నిర్వహిస్తున్న లక్ష దీపోత్సవం మహోత్సవ వేడుకల్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. ఆధ్యాత్మిక శోభతో పులకరించిన ప్రాంగణంలో మంత్రి నారాయణ భక్తి భావంతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడవ రోజు సాయంత్రం అత్యంత వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహించగా విపిఆర్ ఫౌండేషన్ వారి ఆహ్వానం మేరకు కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ప్రధాన వేదికపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ నృత్యాలతో సభా ప్రాంగణంలో ఆధ్యాత్మికతను పెంపొందించారు. ముందుగా వి.ఆర్. సి మైదానానికి చేరుకున్న శ్రీ సౌభాగ్య భువనేశ్వరీ పీఠం పీఠాధిపతులు రామానంద భారతీ స్వామివారు వారికి.. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి కోటారెడ్డి కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికారు. కార్తీక మాస లక్ష దీపోత్సవానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల



సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభంపాటి విజయరామిరెడ్డి తదితరులు పాల్గొని ఈ సందర్భంగా ఆకాశ దీపాన్ని వెలిగించారు. నాగేశ్వరస్వామికి, పండరీనాథ్ స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.



# జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్!

**విధులకు కొడుతున్న అధికారులపై చర్యల లేవి! అధికారులపై చర్య సార్**

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి వలేటి వారిపాలెం పోకూరి మాల్యాద్రి,** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంఅభాసుపాలు అయింది. మండల స్థాయిలో సమ్మెలో పరిష్కారం కాక అర్జీదారులు జిల్లా కేంద్రానికి పరుగులుతీస్తున్నారు.ఎంపీడీవో శంకర్రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, రెవిన్యూ శాఖ సిబ్బంది,మాత్రమే సోమవారం కార్యక్రమానికి హాజరయ్యారు. , వ్యవసాయ, వైద్య, ఐసిడిఎస్, వెలుగు, ఆర్టీసీ, పశు, విద్యుత్తు, ఎక్సైజ్, ఉపాధి, తదితర శాఖ అధికారులు గైర్హాజరయ్యారు. విధులకు డుమ్మా కొడుతున్న అధికారులపై చర్యలను తీసుకున్న దాఖలు లేవు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి విధులకు గైర్హాజర్ అవుతున్న అధికారులపై చర్యలను తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# నూతన రామాలయ శంకుస్థాపన ఎమ్మెల్యే ఇంటూరి. నాగేశ్వరరావు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి గుడ్లూరు, మండలం లోని సాలిపేట గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు నిర్మాణం కోసం భూములను ఇచ్చిన ప్రజల పునరావాసం కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన ఆర్ అండ్ ఆర్ కాలనీలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. దానిలో భాగంగా ఎస్టీ కాలనీలో నిర్మిస్తున్న రామాలయ శంకుస్థాపనకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు హాజరై పూజలను నిర్వహించినట్లు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండో సోలార్ వంటి భారీ పరిశ్రమలు నెలకొన్నాయని చెప్పారు. ఆ కంపెనీల కోసం భూములు త్యాగం చేసిన రైతుల కోసం అన్ని హంగులతో కూడిన పునరావాస కాలనీలు నిర్మిస్తున్నామని, వారికి అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ కాలంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలలో కనీస సదుపాయాలు కూడా లేకపోయినా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులను కల్పించిందని ఆయన తెలిపారు. రామయ్య తండ్రి చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను," అని పేర్కొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కుగ్రామస్తులు, పార్టీ నాయకులు, మహిళలు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు, పార్టీ నాయకులు చేపల రమణయ్య, అట్ల కోటయ్య, ఆవుల శ్రీను, పోలుగంగు కృష్ణ, గొల్లపోతు హరిప్రసాద్, సుబ్రహ్మణ్యం గద్దగుంట శీను, రావూరి వేణు పువ్వాడ వేణు, దామా వెంకటేశ్వర్లు , మహిళలు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్లిక్ నుంచి క్రిప్టో దాకా

**సైబర్ నేరగాళ్ల నయా దందా.. వృద్ధులు, సంపన్నులే టార్గెట్**

**డిజిటల్ అరెస్టులంటూ బెదిరింపులు**

**పెట్టుబడి పేరుతో మోసాలు**

**ఏపీకే ఫైళ్లు పంపి ఆండ్రాయిడ్ ఫోన్ స్వాధీనంలోకి.. డబ్బు లూటీ**

**ఎక్కడెక్కడి నుంచో బెదిరింపు కాల్స్**

**కాంబోడియా నుంచీ వీడియో కాల్స్**

**సొమ్ము మ్యూల్ ఖాతాల్లో పడగానే చైనీస్ గేట్‌వేస్ ద్వారా క్రిప్టోలోకి**

**అక్కడి నుంచి ఇతర ఖాతాలకు మళ్లించి విత్ డ్రా**




ఇంటికి కన్నాలు వెయ్యరు.. తలుపులు బద్దలు కొట్టరు.. కనీసం జేబులో చెయ్యి పెట్టరు.. కంటికి కూడా కనిపించరు.. కానీ జీవితకాలం దాచుకున్న సొమ్మును కొట్టేస్తున్నారు. జీవిత చరమాంకంలో ఆసరా కోసం దాచుకున్న సొమ్మును పెద్దల నుంచి.. జీవితంలో స్థిరపడేందుకు సేకరించుకున్న సొమ్మును యువత నుంచి పెట్టుబడి రూపంలో కాజేస్తున్నారు. మధ్య తరగతిపై ఆశల వల విసిరి బురిడీ కొట్టిస్తున్నారు. అలా దోచుకున్న సొమ్మును వందలాది మ్యూల్ ఖాతాల్లోకి మళ్లించి అక్కడి నుంచి క్రిప్టో కరెన్సీ కొనుగోలు చేస్తున్నారు. అంతిమంగా వందలాది చిన్న చిన్న ఖాతాల్లోకి చేర్చి విత్ డ్రా చేసుకుంటున్నారు. సైబర్ నేరగాళ్ల కొత్త పంథా ఇది! ఒకప్పుడు సైబర్ నేరగాళ్ల ఖాతాల్లోని సొమ్మును పోలీసులు ఎంతో కొంత రికవరీ చేసేవారు. 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు మొదటి గంటలో ఫోన్ చేస్తే కేంద్ర హోంశాఖ మ్యూల్ ఖాతాలను స్తంభింపజేసేది. ఇప్పుడు బాధితులు ఫోన్ చేసేలోపే చైనీస్ గేట్ వే ద్వారా క్రిప్టో కొనుగోలు చేసి, కనీస రికవరీ కాకుండా సైబర్ నేరగాళ్లు జాగ్రత్త పడుతున్నారు. దర్యాప్తులో నాలుగైదు దశలు దాటి అంతిమదశకు చేరుకున్నా రికవరీ లేకపోవడంతో తమ శ్రమ అంతా వృథా అయిపోతోందని పోలీసులు అంటున్నారు. మన దేశంలోని స్కామర్లను అరెస్టు చేసి జైలుకు పంపి ఎంతో కొంత సంతృప్తి చెందుతున్నారు. మన రాష్ట్రంలో ప్రతి రోజూ రెండున్నర కోట్ల రూపాయలకుపైగా సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని సైబర్ విభాగం ఐజీ ఆకే రవికృష్ణ చెబుతున్నారు. ఐఐటీ పట్టభద్రుడైన ఏలూరు ఎస్పీ ప్రతాప్ కిశోర్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న తన ఐఐటీ స్నేహితులతో కలిసి తాజా సైబర్ నేరాలపై లోతుగా విశ్లేషణ చేశారు. ప్రజల డబ్బులు కొల్లగొట్టడమేగాక దేశ భద్రతకు ఎలాంటి సవాలు విసురుతున్నారో వివరిస్తూ కేంద్ర హోంశాఖ, ఆర్‌బీఐకి నివేదిక పంపారు. నేరాల కట్టడి, సొమ్ము రికవరీకి పలు సిఫారసులు చేశారు. సైబర్ నేరగాళ్లు వ్యక్తిగత ఖాతాల కంటే ఎక్కువగా కరెంట్, కార్పొరేట్ ఖాతాలు సేకరించి కోట్లాది రూపాయలు దోచేస్తున్నారు. ఒక కార్పొరేట్ ఖాతాలోకి ఎంత డబ్బు వచ్చినా బ్యాంకర్లు అనుమానించరు. అంతేగాక కార్పొరేట్ ఖాతాలైతే అక్కడి నుంచి ఎంతమంది బ్యాంకు అకౌంట్లకైనా చిటికెలో బదిలీ చేయవచ్చు. అలాంటి వాటిని సేకరించి మోసాలకు పాల్పడుతున్నారు. ఆ ఖాతాల్లోకి జమ చేయించుకున్న సొమ్మును క్షణాల్లో క్రిప్టో కరెన్సీకి మళ్లించేస్తున్నారు. మళ్లీ ఇతర అకౌంట్లకు మళ్లించి డ్రా చేసుకుంటున్నారు.

బ్యాంకర్లు, పోలీసుల సహకారం: సైబర్ నేరగాళ్లు తాము చేసే నేరాలకు అక్కడక్కడా కొందరు బ్యాంకర్లు, పోలీసులను వాడుకుంటున్నారు. ఏలూరులో ఒక పెద్దావిడను డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించి రూ.52 లక్షలు కాజేసిన సైబర్ ముఠా బెంగళూరుకు చెందిన మహమ్మద్ హాసన్ పేరుతో ఉన్న కార్పొరేట్ ఖాతా(ఎస్ బ్యాంకు)లోకి బదిలీ చేయించినట్లు తేలింది. మహారాష్ట్రకు చెందిన ఓ బ్యాంకర్ ఇచ్చిన సమాచారంతో ఆ ఖాతాను అద్దెకు తీసుకున్నట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. రాజకీయపరమైన ఫండ్ ఉందని, కోట్లలో డిపాజిట్ చేయించి విత్ డ్రా చేసుకున్నాక కమీషన్ ఇస్తామని నేరగాళ్లు ఆశ చూపి హాసన్‌ను ఢిల్లీకి తీసుకెళ్లారు. అసలు విషయం తెలియడంతో తాను అంగీకరించలేనని హాసన్ అడ్డు చెప్పడంతో తుపాకీ తలకు గురిపెట్టి నేరగాళ్లు బెదిరించారు. హాసన్ ఇచ్చిన సమాచారంతో ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ప్రాంతాల్లో ఇతర సైబర్ నేరస్తులను పోలీసులు అరెస్టు చేశారు. దేశంలో 1.80 కోట్ల మంది వ్యక్తిగత డేటా చోరీ జరిగినట్లు ఒక సర్వేలో తేలింది. డేటా చోరీ టాప్-5 దేశాల్లో మన దేశం రెండో స్థానంలో ఉంది. సైబర్ మోసగాళ్లు మాయ చేసి కరెంట్, కార్పొరేట్ ఖాతాల్లోకి డబ్బులు వేయించుకున్న వెంటనే వందల ఖాతాల్లోకి బదిలీ చేసి క్రిప్టో కొనుగోలు చేస్తుండటంతో రికవరీ అసాధ్యమవుతోంది. ఆ సొమ్ము ఎలా రికవరీ చేయవచ్చనే విషయంపై 'భారత్ పోల్' ద్వారా పోలీసులు చైనీస్ గేట్ వేస్‌కు లేఖలు రాశారు. దొంగ సొమ్ముతో కొనుగోలు చేసిన క్రిప్టో కరెన్సీని సీజ్ చేయమని కోరారు.

టెలిగ్రామ్ నుంచి డార్క్‌నెట్ దాకా..

డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాల ద్వారా కొట్టేసిన డబ్బును బదిలీ చేయించుకోవడానికి సైబర్ నేరగాళ్లు మ్యూల్ ఖాతాల కోసం టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా సంప్రదిస్తున్నారు. నిరుద్యోగులకు గేలం వేసి రోజుకు 2వేల నుంచి పది వేల వరకూ ఇస్తామంటూ వారితో బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయించి అద్దెకు తీసుకుంటున్నారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు పసిగట్టినప్పుడో, 1930 ద్వారా ఖాతా ఫ్రీజ్ అయినప్పుడో ఆపేస్తున్నారు. ఈ ఖాతాల్లోకి కొట్టేసిన డబ్బులు వచ్చేందుకు 3కీలక మార్గాలు ఎంచుకుంటున్నారు. ప్రతి నెలా పెన్షన్ తీసుకునే రిటైర్డ్ ఉద్యోగులు, బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్లు చేసి ప్రతి నెలా వడ్డీతో బతుకుతున్న డబ్బున్న పెద్దలు.. పెట్టుబడి పెట్టేందుకు డీ మ్యాట్ ఖాతాలు తెరిచి అధిక లాభాల గురించి నెట్‌లో వెతికేవారు.. ఆన్‌లైన్లో ఫుడ్ నుంచి వస్తువుల వరకూ ఆర్డర్లు పెట్టే వ్యక్తులను పసిగడుతున్నారు. సమాచారం సేకరించి పెట్టుకునే వ్యక్తుల్ని డార్క్ నెట్ ద్వారా సంప్రదించి కొనుగోలు చేశాక ఫిషింగ్‌కు పాల్పడుతున్నారు. పీఎం కిసాన్, ఆరోగ్య శ్రీ, ఈ-చలాన్ ఇలా ఎంచుకున్న కస్టమర్ నెట్‌లో ఏది ఎక్కువగా సెర్చ్ చేస్తారో దానికి సంబంధించిన పేరుతో ఏపీకే ఫైల్స్ పంపి ఓపెన్ చేసేలా కవ్విస్తున్నారు. వాట్సాప్ గ్రూపులోకి పంపిన ఏపీకే ఫైల్స్ తెరవగానే ఆండ్రాయిడ్ ఫోన్‌ను తమ అధీనంలోకి తీసుకుంటున్నారు. ఏదైనా ఆర్డర్ పెట్టినప్పుడు పాస్‌వర్డ్ పసిగట్టి మొత్తం ఖాతాలో ఉన్న డబ్బు కొల్లగొడుతున్నారు. ఇక పెన్షనర్లు, డిపాజిటర్లను నేరాలకు పాల్పడ్డారంటూ బెదిరిస్తున్నారు. యూనిఫామ్ వేసుకుని వీడియో కాల్ చేసి సీబీఐ, ఈడీ పేరు చెప్పి డిజిటల్ అరెస్టు అంటూ భయాందోళనకు గురి చేస్తున్నారు. ఖాతా వివరాలు చెప్పాలంటూ వీడియో కాల్స్‌లో బెదిరిస్తూ అందినకాడికి డబ్బు కొల్లగొడుతున్నారు.

అప్రమత్తతే శ్రీరామ రక్ష '

సైబర్ నేరగాళ్లు కొట్టేసిన సొమ్ము రికవరీ దాదాపు అసా?ధ్యంగా మారుతోందని, కంటికి కనిపించకుండా జరిగే సైబర్ మోసాల పట్ల అప్రమత్తతే శ్రీరామ రక్ష అని సైబర్ పోలీసులు అంటున్నారు.


వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే ఏపీకే ఫైళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దు.

డిజిటల్ అరెస్టు బెదిరింపులకు భయపడొద్దు.

పెట్టుబడి అనేది డీ మ్యాట్ అకౌంట్ లేకుండా ఆన్‌లైన్ ద్వారా స్క్రీన్‌పై చూపించే వాటిని నమ్మొద్దు.

సైబర్ నేరగాళ్ల నుంచి ఫోన్ రాగానే భయపడటం, ఏదో ఆశ చూపగానే దురాశకు పోవడం, మోసపోయిన వెంటనే పోలీసులకు(డయల్ 112) లేదా సైబర్ పోలీసులు(డయల్ 1930)కు సమాచారం ఇవ్వకపోవడం అంటే.. పెద్ద పొరపాటు చేసినట్లే. డేటా సేకరించి డార్క్‌నెట్‌లో విక్రయంఆండ్రాయిడ్ ఫోన్‌ను సాధనంగా వాడుకుంటున్నారు. హ్యాకింగ్, ట్రాకింగ్, ట్యాపింగ్‌తో డేటా చౌర్యం చేస్తున్నారు. అంతిమంగా పర్సనల్ డేటా లాగేసి డార్క్‌నెట్‌లో విక్రయించే ముఠాలను సైబర్ నేరగాళ్లు సంప్రదిస్తున్నారు. ఇటీవల మా పోలీసు బృందాలు ఒక కీలక కేసులో ఆరు రాష్ట్రాల్లో నెల రోజులు తిరిగి 400కు పైగా సైబర్ మోసాలకు పాల్పడిన మాయ అనే మహిళ, ఓ బ్యాంకు ఉద్యోగి, పోలీసు కానిస్టేబుల్ సహా 11 మంది ముఠాను అరెస్టు చేశారు. 150 మ్యూల్ ఖాతాలు, 112 చైనీస్ పేమెంట్ గేట్ వేస్, వందల కొద్దీ టెలిగ్రామ్ గ్రూపులతో కాంబోడియా కేంద్రంగా సాగిస్తున్న వ్యవస్థీకృత నేర దందాను వెలుగులోకి తెచ్చాం.

# తిరుమల లడ్డూ వివాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు



గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం వ్యవహారంలో నిజాలను బయటపెట్టిందని లోకేశ్ తెలిపారు. ఇది కల్తీ కాదు.. హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. మన నమ్మకాన్ని అపవిత్రం చేసే ప్రయత్నం. ఇది భరతమాత ఆత్మపై జరిగిన నేరం అని ఆయన అభివర్ణించారు. దోషులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. పవిత్రమైన విషయాలతో చెలగాటమాడిన వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని లోకేశ్ స్పష్టం చేశారు. ఎవరైతే పవిత్రతతో ఆడుకున్నారో వారు తగిన మూల్యం చెల్లించాలి ఓం నమో వెంకటేశాయ అని పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా




గిద్దలూరు టౌన్, నవంబరు 10: అనారోగ్య పరిస్థితులలో ఆర్థికంగా సతమతమవుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి భరోసా ఇస్తుందని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 10వ విడతలో 74 మందికి రూ.32.26 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి సోమవారం ఉదయం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. పేద ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్య వచ్చినా ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబు రికమండేషన్ కూడా ఆయన ముందు పారలేదు..



తెలుగునేలపై విద్యారంగ వికాసానికి చుక్కాని మన లెక్కల మాస్టారు చుక్కా రామయ్య. ఆయన గురించి ఇప్పుడు జెన్ జీ కిడ్స్‌కి తెలియకపోవచ్చేమో కానీ ఒకసారి.. నెట్టింట సెర్చ్ చేస్తే ఆయన ఎలాంటి వ్యక్తో తెలుస్తోంది. చుక్కా రామయ్య తెలుగు విద్యా రంగంలో ఒక స్ఫూర్తిదాయక ప్రతిమ. సాధారణ గ్రామీణ నేపథ్యంతో జన్మించి, ఆయన విద్యా, సామాజిక రంగాల్లో చేసిన సేవల కారణంగా "%××% రామయ్య" అనే గుర్తింపు పొందారు. 1925 నవంబర్ 20న జనగామ జిల్లా గుడూరు గ్రామంలో జన్మించారు రామయ్య. చిన్నప్పటి నుండి సామాజిక సమానత్వం, విద్యకు ప్రాధాన్యత మీద దృష్టి పెంచుకున్నారు. పాఠశాల, కళాశాల విద్యలో ఉన్న సవాళ్లను ఎదుర్కొని ఉత్తమ విద్యార్థిగా ఎదిగారు. రామయ్య ఉపాధ్యాయుడిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తెలంగాణలోని అనేక పాఠశాలల్లో పనిచేసారు. 1983లో నాగార్జున సాగర్లోని రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ చేశారు. ఉద్యోగంలో ఉండగా ఉపాధ్యాయ సంఘాల్లో చురుగ్గా ఉండేవాడు. ఆపై రామయ్య హైదరాబాద్‌లో ఐఐటి శిక్షణా కేంద్రం ఏర్పాటు చేశారు. ఐఐటీ శిక్షణలో మంచి పేరు సంపాదించి ఐఐటీ రామయ్య అని పేరు తెచ్చుకున్నారు. అయితే వేల సంఖ్యలో ఆయన వద్ద కోచింగ్ కోసం అప్లై చేసుకున్నా.. ఆయన కేవలం ప్రతిభ ఆధారంగానే 175 మందిని మాత్రమే సెలెక్ట్ చేసేవారు. సీఎం స్థాయి వ్యక్తులు రిఫర్ చేసినా కూడా సున్నితంగా తిరస్కరించేవారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు ఒకసారి బహిరంగంగానే చెప్పారు. తన వద్దకు ఎంతో సహచరులు, పెద్దలు వచ్చి.. ఐఐటీ రామయ్యకు చెప్పి సీటు ఇప్పించడని చంద్రబాబును అడిగేవారట. తాను ఫోన్ చేస్తే.. ఆ ఒక్క విషయం తప్ప ఇంకేమైనా అడగండి అని%ా% సీటు మాత్రం ఇవ్వనని ఖరాఖండీగా చంద్రబాబుకు రామయ్య చెప్పేసేవారట. అంతటి నిబద్ధతతో ఆయన తన ప్రయాణాన్ని కొనసాగించి.. ప్రతితభకు ప్రోత్సాహం అందించారు. మరో 10 రోజుల్లో 101వ పడిలోకి అడుగు పెట్టనున్న చుక్కా రామయ్య%ా% 2007 నుంచి 2013 వరకు ఉమ్మడి ఏపీలో రామయ్య శాసనమండలి సభ్యుడిగా పని చేశారు

# వైవీ సుబ్బారెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేసిన పట్టాభి




ధన దాహం, కమీషన్లకు కక్కుర్తిపడి గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు అత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రమాదకర రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని స్వామివారి నైవేద్యంలో ఉపయోగించి మహా పాపానికి ఒడిగట్టారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కల్తీ నెయ్యి కుంభకోణంపై కీలక వివరాలను వెల్లడించారు.వైసీపీ హయాంలో టీటీడీ చైర్మన్లుగా పనిచేసిన జగన్ కుటుంబ సభ్యులు శ్రీవారి సొమ్మును దోచుకోవడమే కాకుండా, ప్రసాదాన్ని కల్తీ చేసి తిరుమల పవిత్రతను దెబ్బతీశారని పట్టాభి విమర్శించారు. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ ఆధ్వర్యంలో సిట్ విచారణ (క్రైమ్.నెం 470/2024) కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. ఈ కేసులో ఏ-16గా ఉన్న సుగంధ ఆయిల్ అండ్ కెమికల్స్ సంస్థ యజమాని అజయ్ కుమార్ సుగంధ్ రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయని తెలిపారు.భోలే బాబా డెయిరీ సంస్థకు అజయ్ కుమార్ అత్యంత సన్నిహితుడు. 2022-24 మధ్య కాలంలో ఈ సుగంధ కెమికల్స్ సంస్థ భోలే బాబా డెయిరీకి రూ.8 కోట్లకు పైగా విలువైన ప్రమాదకర రసాయనాలను సరఫరా చేసింది. ఆ రసాయనాలతో కల్తీ నెయ్యి తయారు చేసి, టీటీడీకి 68.17 లక్షల కిలోలు సరఫరా చేశారు. తద్వారా ఏకంగా రూ.251 కోట్లు దోచుకున్నారు అని పట్టాభి వివరించారు. హార్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హార్ష్ డెయిరీ పేర్లతో, పామాయిల్‌తో తప్పుడు బిల్లులు సృష్టించి మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌ల వంటి రసాయనాలతో నెయ్యి తయారు చేశారు. ఇంత దారుణానికి ఒడిగట్టి, తాము పారదర్శకంగా ఉన్నామని సిగ్గులేకుండా ఎలా చెప్పుకుంటున్నారు అని ఆయన నిలదీశారు.ఈ కుంభకోణంలో అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాత్రపై పట్టాభి తీవ్ర ఆరోపణలు చేశారు. “2022లో వైవీ సుబ్బారెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడే నెయ్యిలో పామాయిల్ కలిసిందని నివేదికలు వచ్చాయి. అయినా ఎందుకు చర్యలు తీసుకోలేదు ఈ ఏడాది మే నెలలో భోలే బాబా డెయిరీ యజమాని హైదరాబాద్‌లో సుబ్బారెడ్డిని కలిసింది వాస్తవం కాదా చిన్న అప్పన్నను అడ్డం పెట్టుకుని రాయబేరాలు జరిపింది నిజం కాదా అని సూటిగా ప్రశ్నించారు. సుబ్బారెడ్డికి కమీషన్లు ముట్టడం వల్లే కల్తీ నెయ్యి అని తెలిసినా కాంట్రాక్టులు కొనసాగించారని ఆయన ఆరోపించారు. ఈ కేసులో సుబ్బారెడ్డి పాత్ర లేకపోతే, సిట్ అధికారులు బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలు ఇవ్వమని అడిగినప్పుడు ఆయన కోర్టుకు ఎందుకు వెళ్లారు అని పట్టాభి ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు టెండర్ల ప్రక్రియలోనూ భారీగా అక్రమాలు జరిగాయని పట్టాభి ఆరోపించారు. “భోలే బాబా డెయిరీ డైరెక్టర్లుగా ఉన్న విపిన్ జైన్, పొమిల్ జైన్‌లే ‘ఏఆర్ డెయిరీ’ పేరుతో మరో సంస్థను నడుపుతున్నారు. , 2024 మార్చి 12న టెండర్లు పిలిచి, మే 8న ఏఆర్ డెయిరీకి అనుగుణంగా నిబంధనలు మార్చారు. మే 15న కేవలం రూ.319కే 10 లక్షల కిలోల నెయ్యి సరఫరా ఆర్డర్‌ను కట్టబెట్టారు. ఒక్క లీటరు కూడా కొనుగోలు చేయకుండానే ప్రమాదకర రసాయనాలతో చేసిన నెయ్యికి టెండర్ ఖరారు చేసింది వైసీపీ పెద్దలే” అని దుయ్యబట్టారు.కల్తీ నెయ్యిని తయారు చేసింది భోలే బాబా డైరెక్టర్లు అయితే, ఈ వ్యవహారం మొత్తం తెలిసి కూడా కమీషన్ల కోసం తెర వెనుక నడిపించింది వైసీపీ పెద్దలేనని ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని పట్టాభి పిలుపునిచ్చారు. ఈ కల్తీ వార్త తెలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులు తీవ్రంగా బాధపడ్డారని, వారి మనోభావాలను దెబ్బతీసిన ఈ మహా పాపాన్ని ఎవరూ క్షమించరని ఆయన అన్నారు.



## విశాఖలో పెట్టుబడుల సదస్సు.. తొలిరోజు చర్చించే అంశాలివే

విశాఖలో ఈనెల 14, 15 తేదీలలో జరిగే 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. పార్టనర్ షిప్ సమ్మిట్‌పై ఈరోజు (సోమవారం) ఏపీ కేబినెట్ సమావేశంలోనూ చర్చకు వచ్చింది. ఈనెల 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభంకానుంది. ఓపెనింగ్ ప్లీనరీలో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ భారత్ 65 శాతం వృద్ధి రేటును సాధించిన అంశంపై చర్చ జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కేంద్రం ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్‌లు హాజరుకానున్నారు. అలాగే ఈ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 8 మంది స్పీకర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒక ప్లీనరీ సెషన్, సీఐఐ ద్వారా జరిగే టెక్నికల్ సెషన్లు 27, రాష్ట్ర స్థాయిలో సీఐఐతో కలిసి సంయుక్తంగా 11 సెషన్‌లు జరుగనున్నాయి. దేశీయ అంశాలతో 5 సెషన్‌లు, ఒక వీడ్కోలు సెషన్‌లతో సదస్సుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు ద్వారా 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా వేయగా.. దాదాపు 7 లక్షల 48వేల 427 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, 82 ప్రాజెక్టులకు శంఖుస్థాపనకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# రాయలచెరువు గండి ఘటన.. ప్రభుత్వం కీలక నిర్ణయం




అమరావతి, నవంబర్ 10: మొంథా తుఫాను ఏపీలో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందస్తు చర్యల వల్ల ప్రాణ నష్టం తప్పింది. అయితే పంట పొలాల్లోకి నీరు చేరడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. చేతికొచ్చిన పంట నీట మునగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్ట పరిహారం అందజేస్తామని.. ప్రతీఒక్కరినీ ఆదుకుంటామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటన చేసింది. అలాగే తుఫాను బాధితులకు ఇంటికి వెళ్లే ముందు రూ. మూడు వేల నగదు ఇవ్వడంతో పాటు బియ్యం, నిత్యావరసరాలను ప్రభుత్వం పంపిణీ చేసింది. ఇక మొంథా తుఫాను కారణంగా తిరుపతి జిల్లాలో రాయల చెరువుకు గండి పడి అక్కడి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. అనేక పశువులు చనిపోయాయి. ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మొంథా తుఫాను కారణంగా తిరుపతి జిల్లాలో రాయల చెరువుకు గండిపడి నష్టపోయిన కుటుంబాలకు, పశువులకు ప్రత్యేక స్కేలు ఆర్థిక సాయం చేయాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈరోజు (సోమవారం) విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి జయలక్ష్మి జీవో ఆర్టీనెంబర్ 125ను జారీ చేశారు. ఈనెల 6న వల్లూరు గ్రామం కేవీబీపురం మండలంలోని రాయలచెరువు ట్యాంకుకు గండి పడింది. దీంతో ఆ నీరంతా కాల్తూరు హరిజనవాడ, ఎస్ఎల్ పురం, పాతపాలెం గ్రామాల్లోకి రావడంతో భారీగా పశువులు చనిపోయాయి. ఈక్రమంలో నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా వర్షాల వల్ల పునరావాసం పొందిన 960 కుటుంబాలకు కుటుంబానికి చొప్పున రూ.3 వేలు, 1100 పశువులు చనిపోవడంతో వాటి పరిహారంగా రూ.2 కోట్ల 95 లక్షలు చెల్లింపు కోసం జిల్లా కలెక్టర్‌కు అనుమతి మంజూరు అయ్యింది. ఈ మేరకు విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ సీఎస్ జి జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. వరద నీటి కారణంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సమగ్ర వివరాలతో ప్రభుత్వానికి అందజేస్తాం



పెద్ద దోర్నాల, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ కారణంగా నష్టపోయిన పంటల వివరాలను సమగ్రంగా నమోదు చేసి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని ఉద్యాన శాఖాధికారి ఆదిరెడ్డి రైతులకు తెలిపారు. మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో మొంథా తుఫాన్ వల్ల కురిసిన వర్షానికి అటవీ ప్రాంతం నుంచి ప్రవహించిన వరద నీటిలో నేటికీ ముం పులో ఉన్న మిరప తోటలను సంబంధిత అధికారులు పట్టించుకోలేదని ఆంధ్రజ్యోతిలో పంటలను పరిశీలించండి ఆదుకోం డి శీర్షికన సోమవారం వచ్చిన కథనంపై స్పందించిన ఎర్రగొండపాలెం ఉద్యాన శాఖాధికారి ఆదిరెడ్డి క్షేత్ర స్థాయిలో మి రప. బొప్పాయి పంటలను పరిశీలించా రు. ముంపు నుంచి పంటలు కాపాడుకునేందుకు అత్యవసరంగా కొన్ని నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి ముంపు నుంచి ఇపుడిప్పుడే బయట పడిన, పడుతున్న కొన్ని పొలాల్లో మిరప మొక్కలను సరి చేసుకోవాలని, పొలంలో నీరు లేకుం డా చూడాలని, అనంతరం యూరియా, 19:19:19లేదా, 13-0-45 వంటి పోషకాలు కలిగిన మందులు పిచికారీ చేయాలని, వేరుకుళ్లు, కాండం తెగులు నివారణకు కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3గ్రాములు లీటరు నీటికి వాడాలని, ఆకు మచ్చ తెగులుకు మ్యాంకోజబ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీచేయాలని తదితర సూ చనలు చేశారు. మరో వైపు అధికారి సూ చనలపై బాధిత రైతులు ఆందోళన వ్య క్తం చేస్తున్నారు. పది రోజులుగా నీటిలో ఉన్న మిరప మొక్కలు బతుకుతాయా, మళ్లీ మం దులు పిచికారీ చేస్తే అదనపు భారమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కార్తీక మాసం మూడో సోమవారం.. శివాలయాలకు పోటెత్తిన భక్తులు

అమరావతి, నవంబర్ 10: భోళా శంకరుడుకి అత్యంత ప్రీతికరమైన మాసం కార్తీక మాసం . ఈ మాసంలో ఆ మహాదేవుడుని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తుంటారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది, విశిష్టమైనది అని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసంలో భక్తులు నదుల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తుంటారు. అరటి డొప్పల్లో దీపాలు వెలిగించి నదుల్లో వదులుతుంటారు. శైవక్షేత్రాల్లో శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహిస్తుంటారు. హర హర మహాదేవ శంభోశంకర అంటూ శివనామస్మరణతో ఆలయాలు మార్మోగుతుంటాయి. ఇక కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా ఏపీలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పంచారామ క్షేత్రం, ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం, పాదగయా క్షేత్రం, శ్రీశైలం ఆలయాలకు భక్తులు పోటెత్తారు. వేకువజామునే పుణ్యస్నానాలు ఆచరించి ఈశ్వరుడిని దర్శించుకుంటున్నారు.పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని క్షీరా రామలింగేశ్వర స్వామి వారి పంచారామ క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. పవిత్ర కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా వేకువజాము నుంచి స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారు.

విశాఖపట్నంలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే శివాలయాలకు భక్తులు క్యూకట్టారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో ఆలయాలు మారు మ్రోగుతున్నాయి.

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పంచాక్షరీనామంతో ఆలయంలో మార్మోగింది. తెల్లవారుజామున నుంచే భక్తులు సప్త గోదావరిలో స్నానమాచరించి శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అమ్మవారికి, స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు.

రాజమండ్రిలో కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా భక్తులు




గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించి.. కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శైవ క్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కాకినాడ జిల్లాలోని పిఠాపురం పాదగయ పుణ్యక్షేత్రంలో పెద్ద ఎత్తున కార్తీకమాస పూజలు నిర్వహించారు. కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో అరటి డొప్పలపై కార్తీక దీపాలు వెలిగించి పుష్కరిణిలో వదులుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు చేస్తున్నారు. రాజరాజేశ్వరి సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామి వారిని, పదవ శక్తిపీఠం పురుహూతికా దేవి అమ్మ వార్లను దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

నంద్యాల: శ్రీశైలంలో భక్తులు కార్తీకమాసం పూజలు నిర్వహించారు. మూడవ సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో స్వామి వారి దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతోంది. వేకువజామున నుంచే పాతాళగంగలో భక్తులు పుణ్యస్నాలు ఆచరించి గంగమ్మ ఒడిలో కార్తీక దీపాలను వదులుతూ మొక్కులు తీర్చుకుంటున్నారు. క్యూ కంపార్టుమెంట్‌లలో వేచి ఉన్న భక్తులకు శివసేవకులు పులిహోర, బిస్కెట్లు మంచినీటిని పంపిణీ చేస్తున్నారు. గంగాధర మండపం వద్ద మహిళా భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్నారు.

## తుఫాను బాధితులను ఆదుకోవాలి


ఒంగోలు కార్పొరేషన్, నవంబరు 10 : ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ కారణంగా ఒంగోలు నియోజకవర్గ పరిధిలో వివిధ శాఖలలో మొత్తం రూ. 92 కోట్లు నష్టం వాటిల్లిందని, బాధితులను ఆదుకుని నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కేంద్ర బృందాన్ని కోరారు. సోమవారం ఒంగోలు విచ్చేసిన కేంద్ర బృందాన్ని కొత్తపట్నం మండలం చింతల వద్ద ఎమ్మెల్యే దామచర్ల కలిసి నష్టం వివరాలను తెలియజేశారు. ఆక్వా సెక్టార్‌కు సంబంధించి రొయ్యలు, చేపలు చెరువుల సాగులో 312 హెక్టార్లలో రూ. 19.94 కోట్లు నష్టం వాటిల్లగా, ఒంగోలు నగర పరిధిలోని డ్రైన్‌లు, సీసీ రోడ్‌లు, కల్వర్టులు దెబ్బతిన్నాయని, వాటి నష్టం విలువ రూ. 19.91 కోట్లు ఉందని వివరించారు. అలాగే ఒంగోలు అర్బన్, రూరల్ పరిధిలో తుఫాన్ కారణంగా పంట నీట మునిగి, రైతులు నష్టపోయారని, 850 ఎకరాలలో రూ. 81.41 లక్షలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అలాగే ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని రోడ్డు దెబ్బతిని రూ. 47.99 కోట్లు, ఇరిగేషన్ శాఖకు సంబంధించి ఒంగోలు రూరల్ పరిధిలోరూ. 2.97 కోట్లు నష్టం వాటిల్లినట్లుకేంద్ర బృందానికి ఐదు నివేదికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు, జేసీ గోపాలకృష్ణ, ఒడా చైర్మన్ షేక్ రియాజ్‌తోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.


## సినిమా



# ట్యాలెంట్‌లో తండ్రికి తగ్గ తనయ.

అల్లు అర్జున్ సతీమణి అల్లు స్నేహా రెడ్డి సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. తన ఫ్యామిలీ ఫొటోలు, వీడియోలను అందరూ తరచూ షేర్ చేస్తుంటుంది. ముఖ్యంగా అల్లు అర్హ, అయాన్ ల వీడియోలను ఇన్ స్టా గ్రామ్ లో పోస్ట్ చేస్తుంటుంది. వీటికి నెటిజన్ల నుంచి కూడా మంచి స్పందన వస్తుంటుంది. ముఖ్యంగా అల్లు అర్హ ఫొటోలు, వీడియోలకు సోషల్ మీడియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఈ నేపథ్యంలో అల్లు అర్హకు సంబంధించి స్నేహా రెడ్డి షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. కాగా అల్లు స్నేహా రెడ్డి చిన్నప్పటి నుంచే తన పిల్లలకు అన్ని కళలను నేర్పిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా తన కూతురు అల్లు అర్హాతో దగ్గరుండి మరీ కుమ్మరి పని చేయించింది. మట్టితో అందమైన దీపాలను తయారు చేయించింది. తల్లి సాయంతో అల్లు అర్హ కూడా ఎంతో చక్కగా మట్టి దీపాలను తయారుచేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను స్నేహా రెడ్డి తన సోషల్ మీడియాలో ఖాతాలో షేర్ చేసింది. దీంతో ఈ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు అల్లు అర్జున్ గారాల పట్టి ట్యాలెంట్ కు ఫిదా అవుతున్నారు. ట్యాలెంట్ లో బన్నీకి తగ్గ కూతురే అంటూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీ కుమార్ తో ఓ పాన్ వరల్డ్ మూవీ చేస్తున్నాడు అల్లు అర్జున్. ది గార్డియన్ ఆఫ్ ది గెలాక్సీ తరహాలో సూపర్ హీరో కాన్సెప్ట్ తో హాలీవుడ్ లెవల్లో అత్యాధునిక హంగులతో ఈ సినిమా తెరకెక్కుతోంది. బాలీవుడ్ అందాల తార దీపికా పదుకొనె ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా నటిస్తోంది. సన్ పిక్చర్స్ సంస్థ దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.





# ఈ ఆకు చేసే అద్భుతాలు తెలిస్తే అవాక్కే..

తమలపాకు మన సంస్కృతిలో ముఖ్యమైనది. ఇది కేవలం పూజలకు, శుభకార్యాలకు మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. దీనిలో ఉన్న మంచి గుణాల కారణంగా దీనిని ఔషధంగా కూడా వాడుకోవచ్చు. తమలపాకు పాన్ ఆరోగ్యానికి హానికరం అయినప్పటికీ కేవలం తమలపాకు మాత్రమే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. %ూవీజ% జర్నల్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం.. తమలపాకుల్లో అనేక రకాల బయోయాక్టివ్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయని తెలిసింది.

పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, యూజినాల్, చావిబెటాల్, సినోల్ వంటి ముఖ్యమైన నూనెలు తమలపాకులో ఉంటాయి. తక్కువ మొత్తంలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సి, కెరోటినాయిడ్లు కూడా రోగనిరోధక శక్తికి మద్దతు ఇస్తాయి.

తమలపాకుల 6 ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు

శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ %-% యాంటీ ఇన్ఫ్లమేటరీ

తమలపాకులలో ఉండే అధిక స్థాయి యాంటీఆక్సిడెంట్లు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. వాటి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వాపు, నొప్పి, కణజాల చికాకును తగ్గించడంలో సహాయపడతాయి. ఆర్థరైటిస్ వంటి పరిస్థితులకు కూడా ఇవి మద్దతునిస్తాయి.

అద్భుతమైన నోటి ఆరోగ్యం

సాంప్రదాయకంగా తమలపాకులను నమలడం ద్వారా నోరు తాజాగా ఉండి, పరిశుభ్రత పెరుగుతుంది. ఆకుల్లోని యాంటీ బాక్టీరియల్ సమ్మేళనాలు దుర్వాసన, చిగుళ్ల వాపు మరియు దంత క్షయం కలిగించే హానికరమైన సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధిస్తాయి.

ఆరోగ్యకరమైన జీర్ణక్రియ

భోజనం తర్వాత తమలపాకులను తీసుకోవడం వల్ల లాలాజల స్రావం ప్రేరేపించబడి, ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఇది ఉబ్బరం, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం అందిస్తుంది. తమలపాకులోని సమ్మేళనాలు కడుపు పొరను రక్షించి, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

రక్తంలో చక్కెర నియంత్రణ

తమలపాకులలోని సమ్మేళనాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో, ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని పరిశోధన సూచిస్తుంది. ఇది మధుమేహం, సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

ముఖ్య అవయవాలకు రక్షణ

తమలపాకులు ముఖ్యమైన అవయవాలకు మద్దతు ఇచ్చే సామర్థ్యాన్ని చూపించాయి. తమలపాకు శరీరాన్ని డీటాక్సిఫై చేసి, కాలేయాన్ని ఆక్సీకరణ నష్టం నుండి కాపాడతాయి.

గుండె: కొలెస్ట్రాల్, లిపిడ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

మెదడు: యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు మెదడు కణాలను రక్షించి, అభిజ్ఞా పనితీరుకు మద్దతు ఇస్తాయి.

గాయాలు త్వరగా నయం

తమలపాకులు బలమైన యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటాయి. సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించడానికి , వేగంగా నయం కావడానికి సాంప్రదాయకంగా తమలపాకులను చూర్ణం చేసి గాయాలు, కాలిన గాయాలు, కీటకాల కాటుకు నేరుగా పూస్తారు.


తమలపాకులను ఎలా ఉపయోగించాలి?

తాజా ఆకులను నమలడం: జీర్ణక్రియకు, శ్వాసను తాజాగా ఉంచడానికి భోజనం తర్వాత నమలవచ్చు.

హెర్బల్ టీ: యాంటీమైక్రోబయల్ ప్రయోజనాల కోసం టీగా తయారు చేసి తీసుకోవచ్చు.

చికాకు నుండి ఉపశమనం కోసం ఆకులను చూర్ణం చేసి గాయాలు లేదా దద్దుర్లకు పూయవచ్చు.

ఆరోగ్య ప్రయోజనాలు కేవలం తమలపాకుకు మాత్రమే వర్తిస్తాయి. దానిని ఇతర పదార్థాలతో కలిపి పాన్ లాగా నమలడం వల్ల ఆరోగ్య ప్రమాదాలు పెరుగుతాయి.



# మఖానా, పాలు కలిపి తింటున్నారా..?

పాలు మఖానా కలిపి తీసుకుంటే.. లెక్కలేనన్నీ హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మఖానాలో ప్రోటీన్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్, కాల్షియం, విటమిన్ సి వంటి పోషకాలు ఉన్నాయి. పాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వు వంటి బహుళ పోషకాలు ఇందులో లభిస్తాయి. ఈ రెండింటినీ కలిపి తినటం వల్ల శరీరానికి కావాల్సిన ప్రోటీన్ సులభంగా అందుతుంది. దీంతో కండరాలు దృఢంగా మారుతాయి. మఖానాలోని కార్బోహైడ్రేట్స్, పాలలోని సహజ చక్కెరలు శక్తిని రెట్టింపు చేయడంలో సహాయపడతాయి. పాలు, మఖానా కలిపి తీసుకుంటే ఎనర్జీ లెవెల్స్ ఒక్కసారిగా పెరుగుతాయి. బరువు తగ్గాలనుకునేవారు ఆహారంలో మఖానా పాలను చేర్చుకోవాలి. ఇది తక్కువ కేలరీల కంటెంట్‌ను కలిగి ఉంటుంది. పాలు, మఖానాలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే శరీరంలోని అవయవాల పనితీరు మెరుగుపడుతుంది. నాడీ వ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది.

# శాంసన్ ఔట్.. పరాగ్‌కి నో ఛాన్స్..

ఐపీఎల్‌లో ట్రేడ్ విండో వేడి రాజుకుంటున్న నేపథ్యంలో, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ట్రేడ్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు బలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ డీల్ దాదాపు ఖరారైతే, రాజస్థాన్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను ఎన్నుకోవడం తప్పదు. ఈ కెప్టెన్సీ రేసులో సీనియర్లలో ఎవరూ లేకపోగా, ముగ్గురు భారతీయ యువ తారల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే, చాలా మంది ఊహించినట్లుగా నిలకడగా జట్టులో కొనసాగుతున్న రియాన్ పరాగ్ కాకుండా, ధ్రువ్ జురేల్ లేదా యశస్వి జైస్వాల్ లలో ఒకరు రాజస్థాన్ పగ్గాలు చేపట్టే అవకాశం ఉందని నివేదికలు వినిపిస్తున్నాయి.

కెప్టెన్సీ రేసు ముందంజలో ధ్రువ్ జురేల్..

సంజూ శాంసన్ నిష్క్రమించిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ పగ్గాలు చేపట్టడానికి ఎక్కువ అవకాశాలున్న ఆటగాడు ధ్రువ్ జురేల్. ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన కారణాలు ఓసారి చూద్దాం. .

జైస్వాల్ లేదా రియాన్ పరాగ్‌తో పోలిస్తే, జురేల్‌కు నాయకత్వ అనుభవం కొద్దిగా ఉంది. అతను గతంలో 2020 అండర్-19 ప్రపంచకప్‌లో భారత జట్టుకు వైస్-కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ఏడాది అతన్ని ఇండియా '%ూ%' వైస్-కెప్టెన్‌గా, సెంట్రల్ జోన్‌కు కెప్టెన్‌గా కూడా నియమించారు. రాజస్థాన్ యాజమాన్యం జురేల్‌పై అపారమైన విశ్వాసం ఉంచింది. అతన్ని రూ. 14 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకోవడం, జట్టులో అతని స్థానం పటిష్టంగా ఉండటాన్ని సూచిస్తుంది. జురేల్ వికెట్ కీపర్‌గా ఉండటం వల్ల, 'ఇంపాక్ట్ ప్లేయర్' నియమం అతనికి అడ్డంకి కాదు. జట్టులో అతన్ని కచ్చితంగా 11 మందిలో కొనసాగించాల్సి ఉంటుంది. కెప్టెన్‌గా ఇది ఒక సానుకూల అంశం. ఇటీవల ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో జురేల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. అతని ఇటీవలి ప్రదర్శనలు అతని ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచాయి.

పోటీలో యశస్వి జైస్వాల్ కూడా..

భారత ఓపెనర్‌గా దూసుకుపోతున్న యశస్వి జైస్వాల్ పేరు కూడా కెప్టెన్సీ చర్చలో ఉంది. రాజస్థాన్ క్రికెట్ డైరెక్టర్ కుమార్ సంగక్కర, ఇంగ్లాండ్‌లో ఉన్న సమయంలో జురేల్, జైస్వాల్ ఇద్దరికీ భవిష్యత్తులో కెప్టెన్సీ బాధ్యతలకు సిద్ధంగా ఉండాలని సూచించినట్లు నివేదిక పేర్కొంది. జైస్వాల్ ఒక స్పెషలిస్ట్ ఓపెనర్ కాబట్టి, 'ఇంపాక్ట్ ప్లేయర్' నియమం కారణంగా కొన్నిసార్లు బౌలర్ కోసం అతన్ని సబ్‌స్టిట్యూట్ చేయాల్సి వచ్చే అవకాశం ఉంది. అందుకే కెప్టెన్సీ రేసులో అతను జురేల్ కంటే కాస్త వెనుకబడ్డాడు.

రియాన్ పరాగ్‌కు నిరాశ..

రియాన్ పరాగ్‌ను రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీ బలంగా సమర్థిస్తున్నప్పటికీ, కెప్టెన్సీ రేసులో మాత్రం పరాగ్ పేరు లేదని తాజా నివేదిక స్పష్టం చేసింది. గత సీజన్‌లో సంజూ శాంసన్ గాయపడినప్పుడు పరాగ్ ఎనిమిది మ్యాచ్‌లకు నాయకత్వం వహించినా, కేవలం రెండు మ్యాచ్‌లలోనే విజయం సాధించగలిగాడు. ఈ నేపథ్యం, కెప్టెన్సీ పాత్రకు అతన్ని దూరం చేసింది.

మొత్తం మీద, ఐపీఎల్ 2026 మినీ వేలం నాటికి సంజూ శాంసన్ ట్రేడ్ కనుక ఖరారైతే, రాజస్థాన్ రాయల్స్ జట్టు తన భవిష్యత్తు నాయకత్వాన్ని ధ్రువ్ జురేల్ లేదా యశస్వి జైస్వాల్ వంటి యువ భారతీయ ప్రతిభావంతులకు అప్పగించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.



# అభిషేక్ శర్మ సీక్రెట్ బయటపెట్టిన యువరాజ్ సింగ్

భారత క్రికెట్‌లో యువ సంచలనంగా మారిన ఓపెనర్ అభిషేక్ శర్మ (%ూఎష్ట్రఱంష్ట్రవఎ ాష్ట్రబతీఝ%) అద్భుత ప్రదర్శనలతో దూసుకుపోతున్నాడు. ఇటీవలే ఆస్ట్రేలియాపై ముగిసిన టీ20 సిరీస్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన ఈ యువ క్రికెటర్‌ను మాజీ దిగ్గజ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. తాజాగా, యువరాజ్ సింగ్ తన శిష్యుడికి సంబంధించిన ఒక రహస్యాన్ని బయటపెట్టి, నవ్వులు పూయించాడు.అభిషేక్ శర్మ తన బ్యాట్‌లను ఎంతగానో ప్రేమిస్తాడనే విషయం గురించి యువరాజ్ సింగ్ ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, "ఈ మనిషి చచ్చిపోతాడు, తన్నులైనా తింటాడు, ఏడుస్తాడు కానీ.. తన బ్యాట్ మాత్రం ఎవరికీ ఇవ్వడు!" అంటూ చమత్కరించాడు.

బ్యాట్‌లంటే అంత పిచ్చి..!యువరాజ్ సింగ్ మాట్లాడుతూ, అభిషేక్ శర్మకు ఉన్న క్రికెట్ బ్యాట్‌ల పిచ్చి గురించి వివరించాడు. "అభిషేక్ శర్మ దగ్గర నుంచి మీరు ఏమైనా తీసుకోండి, కానీ బ్యాట్ మాత్రం తీసుకోలేరు. దాని కోసం వాడు కొట్లాడతాడు, ఏడుస్తాడు.. కానీ ఒక్క బ్యాట్ కూడా ఎవరికీ ఇవ్వడు. తన కిట్‌బ్యాగ్‌లో ఇంకా రెండు, మూడు బ్యాట్‌లున్నా కూడా, 'నా దగ్గర రెండే రెండు బ్యాట్‌లు ఉన్నాయి' అని అబద్ధం చెబుతాడు" అంటూ చెప్పుకొచ్చాడు.

ఈ వ్యాఖ్యలు చేసే సమయంలో పక్కనే ఉన్న అభిషేక్ శర్మ సిగ్గుతో చిరునవ్వు నవ్వడం, ఆ సంఘటనను ధృవీకరించినట్లయింది.

శిష్యుడిపై గురువు నమ్మకం..అభిషేక్ శర్మ తన క్రికెట్ కెరీర్ తొలి నాళ్లలో యువరాజ్ సింగ్ దగ్గర శిక్షణ పొందాడు. యువరాజ్ సూచనలు, మార్గదర్శకత్వంలోనే అభిషేక్ శర్మ విధ్వంసక బ్యాటర్‌గా మారాడు. యువరాజ్, శుభ్‌మన్ గిల్ వంటి యువ ఆటగాళ్లకు మెంటార్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.

యువరాజ్ మరింత జోక్ చేస్తూ, "వీడు నా బ్యాట్‌లన్నీ తీసుకుపోయాడు, నేను ఎప్పుడూ వద్దనలేదు. కానీ తన బ్యాట్ మాత్రం ఎవరికీ ఇవ్వడు," అని నవ్వేశాడు.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H.NO. 1-94, NEKUNAMPURAM, POKUR, PRAKASAM, ANDHRA PRADESH - 523113.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.